


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


# తెలంగాణ జిల్లాలు


మంగళవారం 06, మే 2025 పేజీలు: 04


# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 05**

సోమవారం మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశంనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు: డా. కడియం కావ్య, వరంగల్ ఎంపీ, శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లాల అబ్జర్వర్లు: వరంగల్ జిల్లా: అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జనగాం జిల్లా: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా: పొట్ల నాగేశ్వరరావు, శ్రీమతి కె. రవళి రెడ్డి పాల్గొన్నారు.







ఈ సందర్భంగా ఈ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మనమందరం కలిసికట్టుగా పని చేయాలి అని అన్నారు.

నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో %కావీజ% చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు,

తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యద ర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువ జన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యక ర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




# ఖాళీ బిందెలతో తాగునీటి కోసం నిరసన

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 05:**

ఖాళీ బిందెలతో త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రజలు నిరూసన. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు ప్రజలు ఖాళీ బిందెలతో త్రాగునీటి కోసం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ త్రాగునీరు వచ్చినప్పటి నుండి గతంలో ఉన్న రెండు బోర్లకు సుధీర్ఘ కాలంగా

# ప్రతిభ పురస్కారం



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మే 05

పదో తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ పురస్కారం ఫలితాలు సాధించిన స్థానిక సిద్ధార్థ హై స్కూల్ , సోమవారం పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో పది లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ హర్ష, అక్షిత్, గంగోత్రి లను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ లు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. సిద్ధార్థ హై స్కూల్

100 శాతం ఫలితాలతో తిరుగులేని పాఠశాలగా నిలిచింది.

మొత్తం 17 మంది విద్యార్థులు పరీక్ష రాయగా దానిలో 10 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించగా, 7 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు.మండలంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

ఈ సందర్భంగా చైర్మన్ సోమేశ్వర రావు, కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ...

గత కొంతకాలంగా సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, వారు మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఉందన్నారు.

పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను వృద్ధిలోకి తీసుకురావడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు.



# సర్కార్ కళాశాలల్లో మెరుగైన విద్య

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మే 05:

సర్కార్ కళాశాలల్లో మెరుగైన విద్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి. అరుణ అన్నారు. సోమవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కళాశాల అధ్యాపకులు ప్రభుత్వ కళాశాలలో చేరాలంటూ ప్రచారం నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి సర్కార్ కళాశాలలో అందే సౌకర్యాలపై వివరించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... సర్కార్ జూనియర్ కళాశాలల్లో అనుభవమున్న అధ్యాపకులు విద్యార్థులకు బోధిస్తారని, బోధనలో నాణ్యతా ప్రమాణాలు ఉంటాయన్నారు. కళాశాలలో ఉచితంగా పుస్తకాలు ఇస్తారని, మిగతా రుసుములు ఏమీ ఉండవన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన అనేకమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు. తొర్రూరు కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ ఈటి, ఎలక్ట్రికల్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగల నారాయణ, అధ్యాపకులు మల్లయ్య, ఉప్పలయ్య, నరసయ్య, శివరామకృష్ణ , రాజేష్ కుమార్, నాగరాజు, కమల్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో తాగు నీటి కోసం నిరసన





పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మే 05:

ఖాళీ బిందెలతో త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ప్రజలు నిరూసన. సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు ప్రజలు ఖాళీ బిందెలతో త్రాగునీటి కోసం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ త్రాగునీరు వచ్చినప్పటి నుండి గతంలో ఉన్న రెండు బోర్లకు సుధీర్ఘ కాలంగా మరమ్మతులు చేయించలేదు. దీంతో ప్రజలు మిషన్ భగీరథ త్రాగునీటి పై ఆధారపడుతున్నారు. వేసవి కాలం కావడం, త్రాగునీటి బోర్లకు మరమ్మతులు చేయకపోవడం, భగీరథ త్రాగునీరు సరిపోకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాల్సి వస్తుందని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వెంటనే అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలుక యాకమ్మ, చిలుక వెంకటమ్మ, రమ, శైలజ, రజిత, ఎల్లమ్మ, యాకమ్మ, నారాయణ, కిరణ్ కుమార్, యాకయ్య, కవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కందుల శ్రీనివాస్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, పోచారం:



చౌదరిగుడా పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వినాయక నగర్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కందుల శ్రీనివాసరెడ్డి ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వినాయక నగర్ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రఘువీర్, సహాయ కార్యదర్శి రవీందర్, కోశాధికారి తారక్, గౌరవ సలహాదారులుగా శంకర్ గౌడ్, అనిల్ గౌడ్, లింగం యాదవ్, బండిరాల రాములు, వెంకట్ రెడ్డి, భాను ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా రవిచంద్ర, ప్రభాకర్, శంకర్ స్వామి, నరేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణ, జైయిస్,ఉపేందర్ రెడ్డి, సునీల్, ప్రవీణ్, న్యాయ సలహాదారులుగా హరినాయక్ ఎన్నుకోవడం జరిగింది.